ప్రజా వినికిడి
మా అక్షరం-మీ ఆయుధం
తెలుగు దినపత్రిక
శుక్రవారం12 డిసెంబర్ 2025

# నందిగామ సిఐ ప్రసాద్ ను "పోలీసు బట్టలిప్పి" కొడతాం..!

## రెచ్చిపోయిన పాలమూరు ఎమ్మెల్సీ నవీన్ కుమార్ రెడ్డి..



**మాజీ ఎమ్మెల్యే అంజయ్య యాదవ్ అతని కుమారులు రవి,మురళి అరాచకాలు చేస్తున్నారంటూ ఆరోపణ..**

**ఎమ్మెల్యే,మాజీ ఎమ్మెల్యే అంజయ్య యాదవ్ తీరుపై ఆగ్రహం..**

**ఎమ్మెల్యే శంకర్ మాజీ ఎమ్మెల్యే అంజయ్య ఆయన కుమారులపై ఫైర్ అయిన ఎమ్మెల్సీ..**

**సర్పంచ్,వార్డు అభ్యర్థులను కూడా చూడకుండా పోలీసులు కొడుతున్నారు..**

**నందిగామ సిఐ ఏ పొక్కలో దాచుకున్నా మా ప్రభుత్వం వచ్చాక సంగతి చూస్తాం..**

**నా అనుచరులు ఏం తప్పు చేశారని వారిపై దాడి చేశారు..?**

**ఎక్లాస్ ఖాన్ పేటలో రవి,మురళి యాదవ్ ల అరాచకాలు మాకు తెలుసు..**

**ప్రజల చేతిలో చిత్తుగా ఓడిపోయిన మాజీ ఎమ్మెల్యే అంజయ్యకు బుద్ధి రాలేదు..**

**అరేయ్..అంటూ విమర్శిస్తూ ఎమ్మెల్సీ సంచలన వ్యాఖ్యలు..**

**ప్రజావినికిడి,(షాద్ నగర్):**
ఈరోజు కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలో ఉంది.ఆ తర్వాత మా గవర్నమెంటు వస్తుంది అరాచకాలు సృష్టిస్తున్న వారిని వదిలేసి మాపై దాడులు చేస్తున్న పోలీసులను బట్టలు విప్పి కొట్టే పరిస్థితి వస్తుంది.ముఖ్యంగా నందిగామ సిఐ ప్రసాద్ కు బుద్ధి తెలివి లేదు నిన్ను కూడా బట్టలిప్పే కొట్టే రోజు వస్తుంది.. మాజీ ఎమ్మెల్యే అంజయ్య యాదవ్ అతని కుమారులు రవి యాదవ్ మురళి యాదవ్ అరాచకాలు షాద్ నగర్ నియోజకవర్గంలో పెచ్చు మీరిపోయాయి.. ఎమ్మెల్యే కాసుల బాత్ శంకరయ్యతో కుమ్మక్కై మాపై దాడులు చేస్తున్నారు.ఇదే వారికి నా హెచ్చరిక మిమ్మల్ని కూడా బట్టలిప్పి కొట్టే రోజు వస్తుంది అంటూ మహబూబ్ నగర్ ఎమ్మెల్సీ నాగర్ కుంట నవీన్ కుమార్ రెడ్డి ఫైర్ అయ్యారు.గురువారం గ్రామపంచాయతీ ఎన్నికలలో భాగంగా నందిగామ మండలం మొదల్ల గూడెం గ్రామంలో ఓటు వేసినానంతరం ఆయన ప్రింట్ అండ్ ఎలక్ట్రానిక్ మీడియాతో మాట్లాడారు.కేశంపేట మండలం ఎక్లాస్ ఖాన్ పేట గ్రామంలో రాత్రి తన అనుచరులపై దాడులకు తెగబడ్డారని ఏం తప్పు చేశారని ఎందుకు అరాచకాలు సృష్టించారని ప్రశ్నించారు.గత పది ఏళ్లు ఎమ్మెల్యేగా పాలించిన మాజీ ఎమ్మెల్యే అంజయ్య యాదవ్ ముఖం చూసి ఎవరు ఓటు వేయలేదని పెద్దలు కేసీఆర్ ముఖం చూసి ఓట్లు వేస్తే ఆయన కుమారులు రవి యాదవ్ మురళి యాదవ్ నియోజకవర్గ వ్యాప్తంగా అరాచకాలు సృష్టించారని ఆగ్రహం వ్యక్తం చేశారు.ఎన్ని రోజులు ఈ అరాచకాలు అని ఆయన ప్రశ్నించారు. అసలు మాజీ ఎమ్మెల్యే అంజయ్య ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ ఇద్దరు కుమ్మక్కై అరాచకాలు సృష్టిస్తున్నారని అసలు వారి ఊర్లలో వారు గెలుస్తారా గెలిచే దమ్ము ,ధైర్యం ఉందా.. అని ప్రశ్నించారు.ఇద్దరి మధ్య సయోధ్య ఉంటే వారు ఏదైనా ప్రయోజనాలు పొందాలని అంతేకానీ ప్రజల వద్దకు వస్తే ఊరుకునే ప్రసక్తి లేదని ఇలాంటి బెదిరింపులు అరాచకాలు చాలా చూశానని ఎవరికి భయపడే ప్రసక్తి లేదని ఎమ్మెల్సీ నవీన్ రెడ్డి హెచ్చరించారు. టిఆర్ఎస్ పార్టీ నాలుగుసార్లు మాజీ ఎమ్మెల్యే అంజయ్యకు టికెట్ ఇచ్చిందని ఆయన కుమారులు రెచ్చిపోయి అరాచకాలు సృష్టిస్తున్నారని ఎమ్మెల్సీ ఆరోపించారు. అరాచకాలు మిధిమిరితే ఎవరినైనా బట్టలు విప్పే కొట్టే పరిస్థితి వస్తుందని ప్రత్యక్షంగా పరోక్షంగా ఎమ్మెల్సీ నవీన్ రెడ్డి. ఎమ్మెల్యే శంకర్ మాజీ ఎమ్మెల్యే అంజయ్య ఆయన కుమారులను ఉద్దేశించి హెచ్చరికలు జరిచేశారు. ఇంత అరాచకం ఏ నియోజకవర్గంలో చూడలేదని ఈరోజు ఈ గవర్నమెంట్ ఉంటుందని రెండేళ్ల తర్వాత మా ప్రభుత్వం వచ్చాక ఒక్కొక్కరిని వదిలిపెట్టే ప్రసక్తే లేదని ఎమ్మెల్సీ హెచ్చరించారు.దొంగ కొడుకుల్లా రౌడీయిజం చేస్తున్నారని ఎమ్మెల్సీ నవీన్ రెడ్డి రెచ్చిపోయారు.రవి యాదవ్ మురళి యాదవ్ చిల్లరగాళ్లల నియోజకవర్గంలో రెచ్చిపోతున్నారని ఇక వీరి అరాచకాలను సహించే ప్రసక్తి లేదని హెచ్చరించారు. అంజయ్య కుమారులు నీచంగా ప్రవర్తిస్తున్నారని అన్నారు.నేను ఎవరి సొత్తు తినడం లేదు, ఎవరికి భయపడేది లేదు అంటూ నవీన్ రెడ్డి స్పష్టం చేశారు.ఓ సందర్భంలో ఎమ్మెల్యే, మాజీ ఎమ్మెల్యే, పోలీసులను అరె ఒరేయ్ బట్టలు విప్పి కొడతాను అంటూ సంచలన వ్యాఖ్యలు చేశారు.

### సీఐ ప్రసాద్ కు బుద్ధి లేదు..

నందిగామ సిఐ ప్రసాద్ కు బుద్ధి లేదు తెలివి లేదు బట్టలు విప్పి అతని కొట్టే రోజు వస్తుంది ప్రభుత్వం పోయాక అతను ఏ పక్కలో ఉన్న దాచుకున్న వెతికిమరి పట్టుకొని బట్టలు విప్పి కొట్టే రోజు వస్తుందని పోలీసు అధికారిని ఎమ్మెల్సీ నవీన్ కుమార్ రెడ్డి బహిరంగ హెచ్చరిక చేశారు. మీడియా ముందు ఆయన ముఖ్యంగా సిఐ ప్రసాద్ ను లక్ష్యంగా చేసుకొని ఏరి పారేశారు.మరో రెండేళ్లు ఎమ్మెల్యే అధికారులను చేతిలో పెట్టుకుంటాడని ఆ తర్వాత ఎవరు చేతిలో ఉండాలని అప్పుడు తన సంగతి చూపిస్తానని ఎమ్మెల్సీ నవీన్ ఘాటుగా హెచ్చరించారు.

# స్వేచ్ఛగా ఓటు హక్కును వినియోగించుకోండి..

**రంగారెడ్డి జిల్లా కలెక్టర్ నారాయణ రెడ్డి..**

**లింగారెడ్డిగూడెం, మొగిలిగిద్ద,ఎల్లికట్ట పోలింగ్ కేంద్రాల సందర్శన..**

**అన్నిచోట్ల ప్రశాంతంగా పోలింగ్..**

**రంగారెడ్డి జిల్లాలో మొదటి విడతలు 168 గ్రామపంచాయతీలలో పోలింగ్**

**1340 పోలింగ్ స్టేషన్లో ఓటింగ్**

**లాఠీఛార్జ్ గురించి తమ దృష్టికి రాలేదు**

**నియోజకవర్గం అధికారులు పోలీసులకు,ప్రజలు సహకరించాలి: కలెక్టర్**



**ప్రజావినికిడి,(షాద్ నగర్):**
షాద్ నగర్ నియోజకవర్గంలో పాటు శంషాబాద్ పరిధిలో సర్పంచ్ ఎన్నికలు ప్రశాంతంగా ప్రారంభమయ్యాయి. ప్రజలు ఇలాగే సహకరించి శాంతియుత వాతావరణంలో ఎన్నికల ప్రక్రియ పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ నారాయణ రెడ్డి కోరారు.ఫరూక్ నగర్ మండలం లింగారెడ్డిగూడెం జడ్పీహెచ్ఎస్ పాఠశాలలో ఏర్పాటు చేసిన పోలింగ్ కేంద్రాన్ని గురువారం ఆయన సందర్శించారు. అదేవిధంగా పట్టణంలోని మొగలిగిద్ద,ఎలికట్ట గ్రామాల్లో పోలింగ్ తీరును ఆయన ప్రత్యేకంగా పరిశీలించారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ,రెండు నియోజకవర్గాలలో కలిపి 168 గ్రామాలలో ఎన్నికలు జరుగుతున్నాయని వివరించారు. అనుకున్న విధంగానే ఉదయం ఏడు గంటలకు పోలింగ్ ప్రారంభమైందని ప్రతి చోట 60 నుంచి 90% పోలింగ్ జరిగే అవకాశం ఉందని ఆయన వెల్లడించారు. ఉదయం 9 గంటల వరకే 24 % పోలింగ్ జిల్లాలో నమోదయిందని షాద్ నగర్ ప్రాంతంలో కొన్నిచోట్ల 10 గంటలకే 50% పోలింగ్ నమోదయిందని కలెక్టర్ స్పష్టం చేశారు. అధికారులు ఎన్నికలకు సంబంధించి అన్ని ఏర్పాట్లు పూర్తి చేశారని,పోలీసులు కూడా ఇలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ఎన్నికల ప్రక్రియ కొనసాగిస్తున్నారని ప్రశంసించారు. ఒంటిగంట వరకు ఎన్నికల ప్రక్రియ పూర్తవుతుందని, తరువాత ఓట్ల లెక్కింపు,విజేతల ప్రకటన ఉంటుందని వివరించారు.ఈ ప్రక్రియ మొత్తం పూర్తి అయ్యేదాకా ప్రజలు ఇలాగే తమ సహకారాన్ని అందించాలని ఆయన పేర్కొన్నారు.ఈ సందర్భంగా పోలింగ్ కేంద్రంలో ఓటింగ్ ఎలా జరుగుతుందన్నది ఆయన పరిశీలించారు.





### లాఠీ ఛార్జ్ గురించి తెలియదు..

నందిగామ మండలం మామిడిపల్లిలో జరిగిన లాఠీ చార్జ్ వ్యవహారం తన దృష్టికి రాలేదని జిల్లా కలెక్టర్ నారాయణరెడ్డి అన్నారు.ఉదయం గ్రామంలో జరిగిన సంఘటన గురించి మీడియా ప్రస్తావించగా ఆయన స్పందిస్తూ అలాంటివేవీ తన దృష్టికి రాలేదని,దానికి సంబంధించి వివరాలు సేకరించిన తర్వాత చర్యలు చేపడతానని ఆయన వెల్లడించారు. నియోజకవర్గంలో నందిగామ మండల కేంద్రంలోని కొన్నిచోట్ల విపరీతంగా జన సందోహం ఉందని, మిగితాచోట్ల క్రమంగా పెరుగుతుందని ఆయన స్పష్టం చేశారు. మధ్యాహ్నం కల్లా పూర్తిస్థాయిలో పోలింగ్ ప్రశాంతంగా జరుగుతుందని ఆశిస్తున్నామన్నారు. ఎలాంటి ఇబ్బందులు ఉన్న సమీపంలో ఉన్న పోలీసులు,అధికారుల దృష్టికి తీసుకురావాలని ఈ సందర్భంగా కోరారు. ఆర్డీవో సరిత, తహసిల్దార్ పార్థసారథి తదితరులు ఆయన వెంట ఉన్నారు.

## డివిజన్ల పునర్విభజనలో మార్పులు చెయ్యండి.

**సిపిఐ జిల్లా కార్యదర్శి ఉమా మహేష్..**



**ప్రజావినికిడి,(కుత్బుల్లాపూర్):**
జిహెచ్ఎంసి డివిజన్ విభజన గంధరగోళంగా ఉందని ఒకే బస్తి లోని కొన్ని గల్లీలు ఒక డివిజన్ కి మరికొన్ని గల్లీలు ఇతర డివిజన్లకు కేటాయించారని,ఒకే ఇంటి నెంబర్ కు వచ్చే క్రమ సంఖ్యలు కూడా ఒక్కొక్క డివిజన్ కి కేటాయించారని, చిరునామాలోని పిన్ కోడ్ ఒక్కటే ఉన్నప్పటికీ ఇతర పిన్ కోడ్ లు ఉన్న డివిజన్లకు కేటాయించారని దీనివల్ల ప్రజలకు గందరగోళ పరిస్థితి ఏర్పడుతుందని కావున పునర్విభజన సందర్భంగా జరిగిన లోటుపాట్లను సరిదిద్ది ఒకే బస్తీలో ఉన్నటువంటి అన్ని గల్లీలను ఒకే డివిజన్లో కేటాయించే విధంగా చర్యలు చేపట్టాలని నేడు గాజుల రామారావు డిప్యూటీ కమిషనర్ మల్లారెడ్డికి వినతి పత్రం ఇవ్వడం జరిగింది.ఈ అంశం పైన జిహెచ్ఎంసి ప్రధాన కమిషనర్ ని కూడా కలిసి అభిప్రాయాలను చెప్పి గతంలో జగద్గిరిగుట్ట లో ఉన్నటువంటి మక్దుమ్ నగర్ లోని అన్ని బస్తీలను కలిసి ఉండేలా చూసి డివిజన్ ఏర్పాటు చేయాలని కోరుతామని అన్నారు. అదేవిధంగా గాజులరామారం డివిజన్ కి దూరంగా ఉన్నటువంటి మిథిలా నగర్ ను తొలగించాలని అన్నారు.ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యదర్శి ఉమామహేష్ మండల కార్యదర్శి స్వామి సహాయ కార్యదర్శి హరినాథ్ రావు జగద్గిరిగుట్ట శాఖ కార్యదర్శి ఎం సహదేవరెడ్డి సీనియర్ నాయకులు సుంకిరెడ్డి, వంశీ లు పాల్గొన్నారు.

# ఉచిత ఆరోగ్య వైద్య శిబిరం





**ప్రజావినికిడి,(వాజేడు):డిసెంబర్11**
పేరూరు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలో గల టేకులగూడెం గ్రామంలో మాతా శిశు సంచార వైద్య అధికారినీ డాక్టర్ యోషిత ఆధ్వర్యంలో ఉచిత వైద్య ఆరోగ్య శిబిరం నిర్వహించడం జరిగినది. ఈ వైద్య శిబిరం నందు 30 మందిని పరీక్షించి చికిత్స చేయడం జరిగినది.
ఐదుగురు గర్భవతులను పరీక్షలు చేసి తగు సూచనలు చేస్తూ గర్భవతిగా నమోదైన దగ్గర నుంచి కాన్పు అయ్యేంతవరకు 270 రోజులలో బిడ్డ గర్భసంచి కుహరం లోనే పెరగాలి.అలా కాకుండా 270 రోజుల కంటే తక్కువ సమయంలో బిడ్డ ప్రసవం జరిగిన ఆ బిడ్డకు అవయవాల పరిపక్వత,సరి అయిన రక్షణ,అంగవైకల్యంతో లేక తక్కువ బరువుతో బిడ్డ పుట్టే అవకాశం ఉంటుంది కనుక తగు జాగ్రత్తలు తీసుకుంటూ 270 రోజులు పూర్తయ్యేంతవరకు మంచి పౌష్టిక ఆహారం తీసుకోవాలని తెలియజేయడం జరిగినది గర్భిణీ గా ఉన్నప్పుడు ఉమ్మనీరు ఉండాల్సిన దానికంట తక్కువ ఉన్న ఎక్కువ ఉన్న బిడ్డకు ప్రమాదం కనుక తగు జాగ్రత్తలు తీసుకోవాలని తెలియజేయడం జరిగినది గర్భధారణ సమయములో ఎటువంటి అంటూ సోకకుండా వ్యక్తిగత పరిశుభ్రత తీసుకోవాలని తెలియజేయడం జరిగినది. ఈ కార్యక్రమంలో ఎచ్ఈఓ వేణుగోపాల్, కృష్ణ,అనూష,నర్సింగ్, ఆఫీసర్ ఏఎన్ఎం సుమలత,ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

## ప్రసారంలో దూసుకు పోతున్న బిఆర్ఎస్ అభ్యర్థులు



**ప్రజావినికిడి,(వాజేడు):డిసెంబర్ 11,**అయ్యవారిపేటలో మద్దతు బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థికే ప్రచారంలో దూసుకుపోతున్న1వ వార్డ్ నెంబర్ అభ్యర్థి సుంకరి సునీత, మండల పరిధిలోని అయ్యవారిపేట పంచాయతీ బిఆర్ఎస్ పార్టీ బలపరిచిన అభ్యర్థిగా మడకం బెనిని పోటీ చేస్తున్నారు.ఈ సందర్భంగా బిఆర్ఎస్ కార్యకర్తలు ప్రచారంలో ప్రజల మద్దతు కూడగట్టుకోని ముందుకు సాగుతున్నారు. అయ్యవారిపేట పంచాయతీలో అత్యంత ఓటర్లు నూటికి నూరు శాతం బిఆర్ఎస్ బలపరిచిన అభ్యర్థి మడకం బెనీని కే పూర్తి మద్దతు ప్రకటిస్తూ అత్యధిక మెజారిటీతో గెలిపిస్తామని ముందుకు వచ్చారు. రాత్రి అయ్యావారిపేట గ్రామంలో సెంటర్ వద్ద 100 మందితో బిఆర్ఎస్ పార్టీ బలపరిచిన అభ్యర్థి మడకం బెనిని, బిఆర్ఎస్ పార్టీ నాయకులు వాజేడు మండల బిఆర్ఎస్ పార్టీ ఉపఅధ్యక్షులు కొత్తగట్టు సాంబమూర్తి, పాలిసెట్టి శ్రీనివాస్,రట్ల నరసింహారావు,బచ్చు సత్యనారాయణ, విలసాగరపు వెంకటాద్రి,సుంకరి సునీత,1వ వార్డ్ మెంబర్ సభ్యుల ఆధ్వర్యంలో సమావేశం ఏర్పాటు చేసి గ్రామంలో ప్రచారం నిర్వహించారు. ఎక్కడికి వెళ్లినా ప్రజాదరణ పుష్కలంగా లభిస్తుంది. పంచాయతీ ప్రజలు ఉవ్వెత్తిన కదిలి రావడంతో బెనిని ప్రచారంలో దూసుకెళుతుంది.ఈ సందర్భంగా కొత్తగట్టు సాంబమూర్తి,మాట్లాడుతూ, ప్రజాసేవే లక్ష్యంగా పని చేయడానికి ముందుకు రావడం జరిగిందని.. అభివృద్ధిని పంచాయతీలో చేసి చూపిస్తానని అన్నారు. అభివృద్ధికి బాటలు వేస్తానని..బిఆర్ఎస్ పార్టీ ప్రవేశపెట్టిన ప్రతి సంక్షేమ పథకం ప్రజలకు అందే విధంగా పెద్ద నాయకులతో మాట్లాడి తమ వంతు కృషి చేస్తానని అన్నారు.ఏ వాడ కెళ్ళినా ప్రజల్లో చక్కటి స్పందన లభిస్తుందని.. తమకెంతో ఆనందంగా ఉందని అన్నారు. జరగబోయే పంచాయతీ ఎన్నికల్లో అయ్యవారిపేట పంచాయతీ బిఆర్ఎస్ పార్టీ బలపరిచిన అభ్యర్థిగా పోటీ చేస్తున్న తనకు అమూల్యమైన ఓటు వేసి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు. నాకు ఓటు వేయండి. అభివృద్ధిని ఆశించండి. ప్రజాక్షేత్రంలో ఉండి పని చేయడానికి సిద్ధంగా ఉన్నాను అంటూ విస్తృతంగా ప్రచారం కొనసాగిస్తున్నారు.ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ కార్యకర్తలు నాయకులుగ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

